
బీఆర్ఎస్‌లో చేరిన ఉమ్మడి శామీర్‌పేట మండలం కాంగ్రెస్, బీజేపీ నాయకులకు బీఆర్ఎస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి మల్లారెడ్డి


పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో ఓ ఇంట్లో చిన్న బాబును భుజాలపై ఎత్తుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని స్థానికులను కోరుతున్న మంత్రి మల్లారెడ్డి


బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించి మంత్రి మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అలియాబాద్ శ్రీరామ ఆటో యూనియన్ సభ్యులు

# దేశానికే తెలంగాణ ఆదర్శం

- పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి..
- మంత్రి మల్లారెడ్డి సమక్షంలో భారీగా పార్టీలో చేరికలు
- ఇంటింటికీ పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం
- ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన


మేడ్చల్ కలెక్టరేట్ : దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి కోడలు శాలినీమహేందర్ రెడ్డి, చైర్‌పర్సన్ ప్రణీత, నాయకులు

మేడ్చల్ / శామీర్‌పేట / కీసర, నవంబర్ 15: దేశానికే తెలంగాణ ఆదర్శంగా మారిందని, సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధిలో నంబరు వన్ స్థానంలో ఉందని కార్మిక శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.నియోజకవర్గంలో శామీర్‌పేట, మూడుచింతపల్లి, కీసర మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు బుధవారం మంత్రి మల్లారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ తదితర పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. అలాంటి పథకాలను అమలు చేస్తున్న దమ్మున్న సీఎం కేసీఆర్ ఒక్కడే అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పెద్దఎత్తున కాంగ్రెస్, బీజేపీలతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. పథకాలే బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. నాలుగున్నరేండ్లలో నియోజకవర్గంలో సీసీ రోడ్లు, ఇంటింటికీ తాగునీరు, పార్కులు, డంపింగ్‌యార్డు, శ్మశాన వాటిక నిర్మాణం తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.కాంగ్రెస్, బీజేపీలు సింగిల్ డిజిటే కష్టమన్నారు. అలియాబాద్ చౌరస్తాలోని సీఎంఆర్ కన్వెన్షన్, నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయాల్లో బుధవారం పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాకప్పి ఆహ్వానించారు. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామం కురుమ సంఘం నుంచి మహేశ్, సాయి, బాలకృష్ణ, హరి, గణేశ్, బాబు, శేఖర్, రజక సంఘం సుగుణ, రాములతో పాటు సుధాకర్, సాయిరెడ్డి, నరేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి మరో 50 మంది, అలియాబాద్‌లో శ్రీరామ ఆటో యూనియన్ సభ్యులు, బాబాగూడ, బొమ్మరాశిపేట, శామీర్‌పేట, తూంకుంట మున్సిపాలిటీ నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్, బీజేపీలతో పాటు పలు కుల సంఘాల నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లోచేరారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, ఎంపీపీ ఎల్లూభాయిబాబు, సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శులు సతీష్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, మాజీ ఎంపీపీలు చంద్రశేఖర్‌యాదవ్, నాలిక యాదగిరి, నాగరాజు, మురళిగౌడ్, రమేశ్, శివవీరప్రసాద్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కీసర మండలం భోగారం గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్‌తో పాటు సుమారు 30 మంది బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నర్సింహారెడ్డి, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డి, నత్తి భూపాల్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన భోగారం బీజేపీ నేతలు


మేడ్చల్ : మేడ్చల్‌లో ప్రచారం చేస్తున్న మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి, నేతలు


పీర్జాదిగూడలో ఇంటింటికీ మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తున్న కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి, శారద ఈశ్వర్‌రెడ్డి, నాయకులు


బోడుప్పల్ 1వ డివిజన్లలో ఇంటింటి ప్రచారంలో యువకుడిని ఓటు అభ్యర్థిస్తున్న స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్, పార్టీ కార్యకర్తలు


నాగారం 7వ వార్డులో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడూరు అంజనేయులు గౌడ్ (అంజన్న), నాయకులు


అవుషాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి తదితరులు.


జవహర్‌నగర్: కార్పొరేటర్ ప్రేమలశ్రీనివాస్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం


పొన్నాల్ గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధులను కోరుతున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, నాయకులు


కీసరలో ఓ కిరాణ దుకాణంలో మంత్రికి మద్దతుగా ప్రచారం చేస్తున్న వార్డు సభ్యులు శంకర్‌గౌడ్